# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 328 | పేజీలు: 6 | వెల: రూ.4/- | మంగళవారం 1 జూలై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## నేటి నుంచి ఆ వాహనాలకు పెట్రోల్, డీజిల్ బంద్

న్యూఢిల్లీ, జూన్ 30 (నమస్తే ఉదయం)

జీవితకాలం ముగిసిన వాహనాలకు ఆయిల్ పంపుల వద్ద ఇంధనాన్ని నిషేధిస్తూ ఢీల్లీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అమల్లోకి వచ్చింది. వాహన కాలుష్యాన్ని తగ్గించడంలో భాగంగా 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలు, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిపడాన్ని అనుమతించేది లేదని ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. మంగళవారం నుంచి దానిని అమలు చేస్తున్నది. దీనికోసం దేశ రాజధానిలోని 500 పెట్రోల్ బంకుల్లో ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరా సిస్టమ్‌లను ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. అదేవిధంగా 100 ప్రత్యేక బృందాలను ఢిల్లీ రవాణా శాఖ నియమించింది. ఈ ఏడాది నవంబర్ 1 నుంచి గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్, సోనిపట్‌లకు ఈ నిషేధాన్ని విస్తరించనున్నారు. అలాగే వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లోని మిగిలిన ప్రాంతాల్లో అమలుచేస్తారు.

# పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు



### మంటలు చెలరేగి 19 మంది దుర్మరణం

### వెంటనే సహాయక చర్యలకు దిగిన అధికారులు

### వివిధ ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స

సంగారెడ్డి జూన్ 30 (నమస్తే ఉదయం)

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సీగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ పేలుడు సంభవించడంతో పరిశ్రమ తునాతునకలైపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9 గంటల సమయంలో సీగాచి కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని

..మిగతా 2లో



## పోలవరం-బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం

### కేంద్ర పర్యావరణ కమిటీ

### బనకచర్ల ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయన్న కేంద్ర నిపుణుల కమిటీ

న్యూఢిల్లీ, జూన్ 30 (నమస్తే ఉదయం)

పోలవరం- బనకచర్లకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. బనకచర్ల ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని తెలిపింది. అనుమతులు ఇవ్వాలంటే జీడబ్ల్యూడీటీ అవార్డు పరిశీలించాల్సి ఉందన్న కేంద్ర కమిటీ వివరించింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించడం తప్పనిసరని వెల్లడించింది. ఈ ప్రాజెక్టు జీడబ్ల్యూడీటీ తీర్పు ఉల్లంఘించినట్లు అవుతుందని ఫిర్యాదులు వచ్చాయన్న కమిటీ వివరించింది. బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన రిపోర్ట్‌ను నిపుణుల కమిటీ పరిశీలించింది. అయితే, 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చినటువంటి తీర్పునకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని అభిప్రాయపడింది. ఈ ప్రాజెక్టులో నీటి నిల్వపై కేంద్రంతో అధ్యయనం, రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలకు అన్ని అనుమ తులు, పర్యావరణ ప్రభావంపై

..మిగతా 2లో



## రైలు ఛార్జీల బాదుడు!

### అర్ధరాత్రి నుంచి పెరిగిన ఛార్జీలు

### తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్ కార్డు ఇకపై తప్పనిసరి

### వివిధ తరగతుల్లో కిలోమీటరుకు పైసా నుంచి 2 పైసల వరకు పెంపు

### రిజర్వేషన్ ఛార్జీలు, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదు

### ఇప్పటికే బుక్ చేసుకున్న టికెట్లకు పాత ధరలే

2

## అమెరికాలో విమాన ప్రమాదం

### ఒహాయోలో టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కూలిన చిన్న విమానం

### ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు మృతి

### ప్రాణాలతో ఎవరూ బయటపడలేదని అధికారుల నిర్ధారణ



ఒహాయో, జూన్ 30 (నమస్తే ఉదయం)

అమెరికాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఒహాయో రాష్ట్రంలో ఒక చిన్న విమానం కూలి పోయిన ప్రమాదంలో ౖ ఆరుగురు వ్యక్తులు మరణించారు. విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే ఈ దుర్ఘటన సంభవించింది. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, యంగ్‌స్టౌన్-వారెన్

..మిగతా 2లో



## ప్రధాని మోదీ విదేశీ పర్యటన

### 8 రోజులు, 5 దేశాల్లో పర్యటన!

### జులై 2 నుంచి 9 వరకు మోదీ 8 రోజుల విదేశీ పర్యటన

### ఘనా, ట్రినిడాడ్, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శించనున్న ప్రధాని

న్యూఢిల్లీ, జూన్ 30 (నమస్తే ఉదయం)

బ్రెజిల్‌లో జరగనున్న 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్న మోదీ గ్లోబల్ సౌత్ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే ప్రధాన లక్ష్యం దశాబ్దాల తర్వాత ఘనా, ట్రినిడాడ్‌లో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. జులై 2వ తేదీ నుంచి ఎనిమిది రోజుల పాటు రెండు ఖండాల్లోని ఐదు దేశాల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శిస్తారు. బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడంతో పాటు, గ్లోబల్ సౌత్‌లోని కీలక దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్ఠం చేసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని కేంద్ర విదేశాంగ

..మిగతా 2లో

## విధేయత.. సీనియారిటీకే ప్రాధన్యం



### తెలంగాణ బిజెపి సారథిగా రామచంద్రరావు

### అందరినీ కలుపుకుని పోతానని వెల్లడి

### ప్రత్యక్ష ఎన్నికే మేలంటున్న రాజాసింగ్

హైదరాబాద్, జూన్ 30 (నమస్తే ఉదయం)

తెలంగాణ భాజపా అధ్యక్షుడిగా ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. ఈ పదవికి మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరు ఖరారైంది. ఈ మేరకు నామినేషన్ వేయాలని పార్టీ అధిష్ఠానం ఆయన్ను ఆదేశించింది. మధ్యాహ్నం

..మిగతా 2లో

## బీజేపీకి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా

### రాజీనామా లేఖను కిషన్‌రెడ్డికి పంపించానని వెల్లడించిన రాజాసింగ్

### బీజేపీ అధ్యక్ష పదవికి నన్ను నామినేషన్ వేయనివ్వలేదని ఆరోపణ

హైదరాబాద్, జూన్ 30 (నమస్తే ఉదయం)

గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ బీజేపీకి రాజీనామా చేశారు. పార్టీ అధ్యక్షపదవికి నామినేషన్ వెయ్యనివ్వలేదని అందుకే రాజీనామా చేస్తున్నట్లుగా ఆయన వివరించారు. తన రాజీనామా లేఖను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి పంపించినట్లు తెలిపారు. తెలంగాణలో బీజేపీ అధ్యక్షుడి నియామకంపై ఎమ్మెల్యే

..మిగతా 2లో





## అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

### నక్సల్స్‌లో చర్చలు జరపాలంటే ప్రోత్సహించినట్లా

### అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్

హైదరాబాద్, జూన్ 30 (నమస్తే ఉదయం)

కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్టుల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో

..మిగతా 3లో

# పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు



మొదటి పేజీ తరువాయి...

తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## విధేయత.. సీనియారిటీకే ప్రాధన్యం

మొదటి పేజీ తరువాయి...

2 గంటలకు రామచందర్‌రావు నామినేషన్ దాఖలు చేసారు. రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు ఎవరికి అప్పగించాలన్న విషయంపై భాజపా అగ్రనేతలు తీవ్ర కసరత్తు చేశారు. ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేర్లు బలంగా వినిపించాయి. ఈ క్రమంలో రామచందర్‌రావు పేరును ఖరారు చేశారు. ఆరెస్సెస్‌తో పాటు కొందరు సీనియర్ నేతలు ఆయన పేరును బలంగా ప్రతిపాదించినట్లు తెలిసింది. అధికార కాంగ్రెస్‌ను ఎదుర్కోవడం, పార్టీని బలోపేతం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలను కొత్త అధ్యక్షుని ఎంపికలో పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. ఇకపోతే గత 40 ఏళ్లుగా పార్టీలో రామచంద్రరావు వివిధ హోదాల్లో పనిచేశారు. విద్యార్థి పరిషత్ నాయకుడిగా, లాయర్‌గా సేవలు అందించారు. ముందునుంచి పార్టీలో ఉంటూ సేవ చేసిన కారణంగా ఆయనను అధ్యక్ష పదవి వరించింది. అంతా కలిసికట్టుగా ముందుకెళ్తాం అని బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు తెలిపారు. బిజెపి పార్టీలో ఆధిపత్య పోరు లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వివాద రహితుడుగా అవకాశం ఇచ్చిందని, 40 ఏళ్లుగా పార్టీకి చేస్తున్న సేవను అధిష్టానం గుర్తించిందని తెలియజేశారు. ఇప్పటికే ఆశావాహుల్లో అనేక మంది పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరును జాతీయ నాయకత్వం ఖరారు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నారు. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు వెల్లడించారు. ఇక తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి, జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నికకు సంబంధించి ఆదివారం నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ కేంద్రమంత్రి శోభా కరండ్లజే సమక్షంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. రామచందర్‌రావు నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీ నారాయణ స్వీకరించనున్నారు. పార్టీ విధేయుడిగా, సౌమ్యుడిగా గుర్తింపు పొందిన రామచందర్ రావుకే సంఘ్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది. మంగళవారం రామచందర్ రావు పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఇదిలావుంటే గోషామహల్ ఎ÷-మెల్యే రాజాసింగ్ మరోమరు సంచలన ప్రకటన చేశారు. తెలంగాణలో భాజపా అధ్యక్షుడి నియామకంపై ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలి. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం. తెలంగాణలో భాజపా అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలి' అని రాజాసింగ్ పేర్కొన్నారు.

## రైలు ఛార్జీల బాదుడు!

న్యూఢిల్లీ, జూన్ 30 (నమస్తే ఉదయం)

దేశవ్యాప్తంగా రైలు ప్రయాణికులపై ఛార్జీల భారం పడనుంది. పెంచిన రైల్వే ఛార్జీలతో పాటు టికెట్ బుకింగ్‌లో కీలక నిబంధనలను సోమవారం అర్ధరాత్రి నుంచి అమలు చేస్తున్నట్లు రైల్వే బోర్డు ప్రకటించింది. ఈ మేరకు అన్ని జోన్ల మేనేజర్లకు ఆదేశాలతో కూడిన సర్క్యులర్ జారీ చేసింది. దీని ప్రకారం జులై 1వ తేదీ నుంచి కొత్త ఛార్జీలు, నిబంధనలు అమల్లోకి రానున్నాయి.

### ఏ క్లాస్‌కు ఎంత పెరిగిందంటే?

రైల్వే శాఖ తాజా నిర్ణయంతో వివిధ తరగతుల్లో టికెట్ ధరలు పెరగనున్నాయి. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో నాన్-ఏసీ ప్రయాణానికి సంబంధించి సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ టికెట్లపై కిలోమీటరుకు ఒక పైసా చొప్పున పెంచారు. అదేవిధంగా, అన్ని రకాల రైళ్లలోని ఏసీ తరగతుల్లో (ఏసీ చైర్ కార్, ఏసీ 3-టైర్, 2-టైర్, ఫస్ట్ క్లాస్) ప్రయాణానికి కిలోమీటరుకు రెండు పైసల చొప్పున ఛార్జీని పెంచుతున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. ఆర్డినరీ రైళ్లలోని స్లీపర్, ఫస్ట్ క్లాస్ టికెట్లపై కిలోమీటరుకు అర పైసా చొప్పున ధర పెరగనుంది.

అయితే, ఆర్డినరీ సెకండ్ క్లాస్‌లో ప్రయాణించే వారికి పాక్షిక ఉపశమనం కల్పించారు. 500 కిలోమీటర్ల వరకు పాత ఛార్జీలనే కొనసాగించనున్నారు. 501 నుంచి 1,500 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తే టికెట్‌పై రూ. 5, 2001 నుంచి 2500 కిలోమీటర్లకు రూ. 10, 2501 నుంచి 3000 కిలోమీటర్ల వరకు రూ. 15 అదనంగా వసూలు చేయనున్నారు.

### తత్కాల్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి

ఛార్జీల పెంపుతో పాటు తత్కాల్ టికెట్ల బుకింగ్ విధానంలో రైల్వే శాఖ కీలక మార్పు చేసింది. జులై 1 నుంచి తత్కాల్ కోటాలో టికెట్లు బుక్ చేసుకోవాలంటే ఆధార్ కార్డును తప్పనిసరి చేసింది. ఈ నిబంధనను పక్కాగా అమలు చేయాలని అధికారులకు సూచించింది. అయితే, రిజర్వేషన్ ఛార్జీలు, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీలలో ఎటువంటి మార్పులు చేయలేదని రైల్వే బోర్డు స్పష్టం చేసింది. ఇప్పటికే రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు పాత ఛార్జీలే వర్తిస్తాయని, పెరిగిన ధరలు వారికి వర్తించవని తేల్చిచెప్పింది.

## బీజేపీకి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా

మొదటి పేజీ తరువాయి...

రాజాసింగ్ ఇవాళ(సోమవారం) ఉదయం సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి విధితమే. అలా చేస్తే పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుంది : రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోందని, అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలని రాజసింగ్ అన్నారు. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వివరించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేయడం కలకలం రేపింది. "నామినేషన్ వేసేందుకు వెళ్లాను. అప్లికేషన్ కూడా తీసుకున్నాను. జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇవ్వకుండా నన్ను బెదిరించారు. పార్టీలో(బీజేపీ) ఉంటారా సస్పెండ్ చేయాలా అని హెచ్చరించారు. 3 సభ్యులు నా దరఖాస్తుపై సంతకం చేశారు. ఇంకా 7 సభ్యుల సంతకం అవసరం. దీంతో నామినేషన్ వేయడం కుదరలేదు. అందుకు కిషన్‌రెడ్డికి రాజీనామా లెటర్ ఇచ్చి ఆమోదించాలని కోరాను. రాజాసింగ్ మా ఎమ్మెల్యే కాదు సస్పెండ్ చేయాలని స్పీకర్‌కు చెప్పాలని కిషన్‌రెడ్డికి చెప్పాను"- రాజాసింగ్



## పోలవరం-బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం


మొదటి పేజీ తరువాయి...

అంచనా వేసిన తర్వాతే ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతివ్వడానికి సాధ్యమవుతుందని ఎక్స్‌పర్ట్స్ కమిటీ తేల్చి చెప్పింది. రాష్ట్ర ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఏపీ సర్కారు నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అఖిలపక్ష ఎంపీలకు కొద్ది రోజుల క్రితం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గోదావరి-బనకచర్లపై అన్ని పార్టీలతో చర్చలు జరుపుతున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గోదావరి-బనకచర్లపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి ఫీజిబులిటీ నివేదిక సమర్పించిందని, రాష్ట్రంలోకి గోదావరి రెంజల్ మండలం కందకుర్తి వద్ద ప్రవేశిస్తోందని, రాష్ట్రంలో గోదావరిపై తొలి ప్రాజెక్టు ఎస్ఆర్ఎస్పీ అని, తుమ్మిడిహట్టి వద్ద 2007లో ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు తలపెట్టారని, ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా 4 రిజర్వాయర్లు డిజైన్ చేశారని, 4 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే లక్ష్యంతో రూపొందించారని వివరించారు. బనకచర్లపై ఉత్తమ్ ఏమన్నారంటే? : ఏపీ సర్కారు ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును చట్టపరంగా అడ్డుకుంటామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొద్ది రోజుల క్రితమే స్పష్టంచేశారు. ఈ ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు కలిగే నష్టంపై బలమైన వాదనలు వినిపిస్తామన్నారు. బనకచర్ల పథకంతో తెలంగాణకు ఏర్పడనున్న ముప్పుపై సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ఈ నెల 19న కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు వివరంగా పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చామని కొద్ది రోజుల క్రితం తెలిపారు. ఆ ప్రాజెక్టు ప్రీ-ఫీజిబిలిటీ నివేదికను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించొద్దని, తిరస్కరించాలని తేల్చి చెప్పామన్నారు. దాంతో నివేదికను ఆమోదించలేదని, త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు.

## అమెరికాలో విమాన ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

ప్రాంతీయ విమానాశ్రయం నుండి ఆదివారం ఉదయం ఆరుగురు ప్రయాణికులతో బయలుదేరిన సెస్నా 441 విమానం గాల్లోకి ఎగిరిన కొద్దిసేపటికే కుప్పకూలింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. ఈ దుర్ఘటనలో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని వెస్టర్న్ రిజర్వ్ పోర్ట్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆంతోనీ ట్రెవెనా ధ్రువీకరించారు. మృతదేహాలను ట్రంబుల్ కౌంటీ కరోనర్ కార్యాలయానికి తరలించినట్లు ఆయన వెల్లడించారు. మృతుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. వారి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతం చాలా కష్టతరంగా ఉందని, అక్కడికి చేరుకోవడానికి సహాయక బృందాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయని హౌలాండ్ టౌన్‌షిప్ అగ్నిమాపక విభాగం చీఫ్ రేమండ్ పేస్ వివరించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు పేర్కొన్నారు.



## ప్రధాని మోదీ విదేశీ పర్యటన

మొదటి పేజీ తరువాయి...

శాఖ వెల్లడించింది. విదేశాంగ శాఖ ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము రవి తెలిపిన వివరాల ప్రకారం, ప్రధాని మోదీ తన పర్యటనను జులై 2న ఆఫ్రికా దేశం ఘనాతో ప్రారంభిస్తారు. జులై 3 వరకు అక్కడే ఉంటారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఆర్థికం, ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చిస్తారు. అనంతరం జులై 3, 4 తేదీల్లో కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగోలో పర్యటిస్తారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం కూడా ఇదే ప్రథమం.

### అర్జెంటీనాతో వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు

అక్కడి నుంచి ప్రధాని నేరుగా దక్షిణ అమెరికాలోని అర్జెంటీనాకు వెళ్తారు. జులై 4, 5 తేదీల్లో ఆ దేశంలో పర్యటిస్తారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో మోదీ విస్తృతంగా చర్చిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై ఇరువురు నేతలు దృష్టి సారిస్తారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

### బ్రిక్స్ సదస్సులో కీలకోపన్యాసం

అర్జెంటీనా పర్యటన ముగిశాక, ప్రధాని మోదీ జులై 5 నుంచి 8వ తేదీ వరకు బ్రెజిల్‌లో పర్యటిస్తారు. రియో డి జనీరో వేదికగా జరగనున్న 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. ఈ సదస్సులో ప్రపంచ పాలనా సంస్కరణలు, శాంతి భద్రతలు, కృత్రిమ మేధస్సు వినియోగం, వాతావరణ మార్పులు, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక అంశాలపై ప్రధాని తన అభిప్రాయాలను పంచుకోనున్నారు. సదస్సు సందర్భంగా పలు దేశాధినేతలతో కూడా ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. చివరగా, జులై 9న నమీబియాకు చేరుకుని ఆ దేశంతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ప్రధాని నమీబియా పార్లమెంటులో ప్రసంగించే అవకాశం కూడా ఉందని సమాచారం.

# ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు







స్నేహితులకు జ్ఞాపికలను బహుకరిస్తూ...

బుద్వేల్, జూన్ 30(నమస్తే ఉదయం): 1984. 85 విద్యా సంవత్సరంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ పూర్వ విద్యార్థులు తీర్మానం చేశారు. విద్యార్థులను ఏకతాటి పైకి తీసుకువచ్చి కార్యక్రమాలను విజయవంతం చేసిన వారిలో వై. శ్రీధర్, బి ఆంజనేయులు, ఎం రాంబాబు యాదవ్, సామ సుమన్ రెడ్డి, ఎన్ బాబు రాజ్, వై రామానంద స్వామీ, ఎస్ నరసింహ రెడ్డి, జి చిమన్ లాల్, ఎం శివ కుమార్, ఎం శ్రీనివాస్ యాదవ్, ఎం నాగ భూషణం, వి రవీందర్, రవీందర్ షిండే, సయ్యద్ హిదాయతుల్లా షఫీ, మంజుర్ అహ్మద్, వై సత్యనారాయణ, కె విజయ్ కుమార్, ఎ. భీమయ్య , బి వేణు గోపాల్, విజయలక్ష్మి, అమెరికాలో ఉంటున్న షమీమ్ సుల్తానా లు ఉన్నారు.




స్నేహితులతో...





జ్ఞాపికల బహుకరణ


## హిమాయత్ సాగర్ సర్వీస్ రోడ్డులో సడన్ బ్రేక్ వేయడంతో ఒక దానికి ఒకటి ఢీకొట్టిన కార్లు

### 9 కార్లు పాక్షికంగా ధ్వంసం

### శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన

బుద్వేల్, జూన్ 30(నమస్తే ఉదయం): హిమాయత్ సాగర్ సర్వీసు రోడ్డులో చెన్నమ్మ హెూటల్ వద్ద సోమవారం తెల్లవారుజామున ముందుగా వెళుతున్న కారు సడన్ బ్రేక్ వేయడంతో వెనకాల నుంచి వస్తున్న మరో ఎనిమిది కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ సంఘటనలో 9 కార్లు పాక్షికంగా ధ్వంస మయ్యాయి. ఎవరికి ఏమి గాయాలు తగలకపోయినా కార్లు మాత్రం పాడవడంతో శంషాబాద్ పోలీసులకు ఆ వాహన దారులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు







హిమాయత్ సాగర్ చెన్నమ్మ హెూటల్ వద్ద ఒకదానికొకటి ఢీ కొని ధ్వంసమైన కార్లు

# వయస్సు మరచి ఆనందంగా గడిపిన చిన్న నాటి స్నేహితులు




రాంబాబు యాదవ్ దంపతుల నృత్యం



విద్యార్థుల నృత్యాలు

బుద్వేల్, జూన్ 30(నమస్తే ఉదయం): చిన్ననాడు కలిసి చదువుకున్నారు ...40 సంవత్సరాల తర్వాత నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆడి ...పాడారు. వయస్సును మరచి ఆనందంతో గంతులు వేశారు. తమ మధురానుభూతులను జ్ఞాపకం చేసుకున్నారు . తమతో పాటు చదువుకున్న విద్యార్థులలో ఎం శ్రీనివాస్ యాదవ్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కు నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షునిగా, మరో విద్యార్థి మహమ్మద్ షర్ఫుద్దీన్ పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, వై శ్రీదర్ అనే విద్యార్థి బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఎం కాశీ విశ్వనాథ్ గౌడ్ తెలంగాణ గౌడ సంక్షేమ సంఘానికి రాష్ట్ర కోశాధికారిగా, వేముల చక్ర పాణి మిథుబుషి కంపెనీకి సౌత్ ఇండియా హెడ్ గా , మరో విద్యార్థి పి మహేశ్వర్ ప్రముఖ టూల్స్ కంపెనీలో ఉన్నత స్థాయి ఉద్యోగి గా, శివకుమార్ అనే విద్యార్థి సీబీఐ లో అధికారిగా పనిచేస్తుండడం , జయశ్రీ , లక్ష్మి లు టీచర్లుగా, రాంబాబు యాదవ్ విద్యాసంస్థను నెలకొల్పి పలువురికి ఉపాధి కల్పిస్తుండడం, సయ్యద్ హిదాయతుల్లా షఫీ రియల్టర్ గా, సామ సుమన్ రెడ్డి వ్యాపారిగా తాము చేస్తున్న పనుల గురించి ఒకరికొకరు చెప్పుకొని సంతోషపడ్డారు. వీరితోపాటు అనేకమంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగులుగా స్థిరపడిన విధానాన్ని చెప్పుకొని స్నేహితులతో సంతోషంగా గడిపారు. తాము అంతగా చదువుకోకపోయినా, తమ పిల్లలను ఉన్నతంగా చదివించుకోగలిగామని అందరి ముందు ఆనందంగా తెలియజేశారు. దోస్త్ మేరా దోస్త్ అనే పాటపై అందరూ కలిసి నృత్యం చేశారు. ఆత్మీయ సమ్మేళనంలో ఎం రాంబాబు యాదవ్ దంపతులు చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్నేహానికి ఉన్న విలువ ప్రపంచంలో మరేదానికి లేదని ఈ ఆత్మీయ సమ్మేళనం నిదర్శనంగా నిలిచిందని చెప్పవచ్చు.

### అమిత్ షా వ్యాఖ్యలు
## దురదృష్టకరం

మొదటి పేజీ తరువాయి...

అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్టుల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసిది' అంటూ ÷ర్ అయ్యారు. శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్ ÷ర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎ ల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సోమవారంకాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.



ములుగులోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం

## నేడు తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవం

బుద్వేల్, జూన్ 30(నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ లో జూలై 1న శ్రీ కొండా లక్ష్మణ్ తెలం గాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నాలుగో స్నాతకోత్సవాన్ని నిర్వహించడానికి వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఉద్యాన విశ్వవిద్యాలయం చాన్సలర్ జిష్ణుదేవ్ అధ్వర్యంలో జరుగనున్న ఈ సృతకోత్సవంలో ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాంశు పాటక్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలి పారు. ఉద్యాన విద్యంలో 150 అండర్ గ్రాడ్యాయేట్, 38పీజీ, ఐదు పీహెచ్ఎ విద్యార్థులు పట్టాలు తీసుకోనున్నారు. అటవీ శాస్త్రంలో 55 అండర్ గ్రాడ్యుయేట్స్, 10 పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పట్టాలను పొందనున్నారు.

### 13 మందికి బంగారు పకాలు

ఉద్యాన యూజీ, పీజీ కోర్సులు పూర్తి చేసిన 13 మంది విద్యార్థులకు బంగారు పతకాలను అం దజేయనున్నారు. అందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.




ఉద్యోగ విరమణ సభ లో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సీ హెచ్ విద్యా సాగర్

## ఉద్యోగ విరమణ పొందిన వారిని సన్మానించిన వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్

బుద్వేల్, జూన్ 30(నమస్తే ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్గా పనిచేస్తున్న కె. నాగమణి, డ్రైవర్ గా పనిచేస్తున్న ఎం.కిష్టయ్యలు సోమవారం ఉద్యోగ విరమణ చేశారు.. రాజేంద్రనగర్ లోని వర్శిటీ పరిపాలన భవనం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ ఇద్దరిని రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ ఘనంగా సన్మానించారు. కె. నాగమని, కిష్టయ్య లు సుధీర్ఘ కాలం చేసిన సేవలను అందిం చారు ఈ సందర్భంగా కొనియాడారు. వీరురువురు ఆంకిత భావంతో విశ్వవిద్యాలయానికి సేవలను అందించారు. కష్టపడి పనిచేసే వారికి ఎల్లప్పుడు గుర్తిరవు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ జాయింట్ రిజిస్ట్రార్ డాక్టర్ శివాజీతో పాటు విశ్వవిద్యాలయం అధికారులు, బోధన బోధనేతర సిబ్బంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది, నాగమణి, కిష్టయ్యల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కరపత్రాల ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ విజయాలను ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

## ప్రధాని నరేంద్రమోడీ 11ఏళ్ల పాలన బేష్

బుద్వేల్, జూన్ 30(నమస్తే ఉదయం): ప్రధానమంత్రి నరేంద్రమోడీ 11సంవత్సరాల పాలన లో భారతదేశం ప్రపంచదేశాలలోనే శక్తి వంతమైన దేశంగా అభివృద్ధి చెందిందని అత్తాపూర్ డివిజన్ బీజే పీ అధ్యక్షుడు ఎస్. వెంకటేశ్ అన్నారు. పాండురంగానగర్ లో సోమవారం ప్రధాని నరేంద్రమోడీ 11ఏళ్ల పాలన గురించి వివరిస్తు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు షాబాద విజయ్కుమార్, గౌరిగె రాజు పహిల్వాన్, ఏ.వెంకటేరెడి, శశికాంత్ శర్మ, విమల్ శర్మ, నరేశ్, ముఖేశ్ బిరాదర్, విజయ్, స్వామీ, విజయరావత్, ఉమా లఖన్, వెం కటేశ్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తే
# ప్రతి ఉద్యోగికి గుర్తింపు లభిస్తుంది

**టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు రామకిషన్**

వరంగల్ జూన్ 30 ( నమస్తే ఉదయం బ్యూరో): విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని తెలంగాణ ఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రామకిషన్ అన్నారు. సోమవారం ఎంజీఎం ఆసుపత్రిలో థియేటర్ అసిస్టెంట్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన బొంకూరి సదానందం సన్మాన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామకిషన్ మాట్లాడుతూ 39 సంవత్సరాలుగా విధి నిర్వహణలో ఎలాంటి రిమార్కు లేకుండా తన ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా బాధ్యతగా నిర్వహించారని అన్నారు. అందులో భాగంగానే డాక్టర్లు ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారని తెలిపారు. తోటి ఉద్యోగులతో విధులను అంకిత భావంతో నిర్వహించి ఇలాంటి సమస్యలు వచ్చిన తనదైన శైలిలో విధులకు ఆటంకం కలగకుండా సక్రమంగా నిర్వహించిన సదానందం అందరికీ ఆదర్శప్రాయుడని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన అనంతరం ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులకు చేదోడు వాదోడుగా ఉంటూ శేష జీవితం గడపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జ్యోతి, ఎంజీఎం థియేటర్ అసిస్టెంట్ లింగమూర్తి, ఖాజా ఖాన్, కాజా మొయినుద్దీన్, నాగరాజు, ఎండి షరీఫ్, రిటైర్డ్ థియేటర్ అసిస్టెంట్ నాగవెల్లి లక్ష్మయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## వర్షం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి: ఎండీ అశోక్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 30(నమస్తే ఉదయం)నగరంలో భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. రంగంలోకి 17 ఈఆర్టీ టీములు నగరంలో కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ లు (ఈఆర్టీ), ఎస్పీటి వాహనాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తరచూ సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్హోళ్లు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు నిలిచే ప్రాంతాలపైన ఈ బృందాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమయంలో కలుషిత నీరు సరఫరా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తాగునీటిలో తగిన మోతాదులో క్లోరిన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటి సరఫరాపై అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని.. ఈ ప్రాంతాల్లో కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని.. అధికారులు 24 గంటలు క్షేత్ర స్థాయిలో సిబ్బందితో పర్యవేక్షించుకోవాలని సూచించారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్హోళ్ల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, డీప్ మ్యాన్హోళ్ల దగ్గర సీవరేజి సూపర్వైజర్లు ఉండేలా చూడాలని ఆదేశించారు.జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్ శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్హోల్ మూతలను తెరవకూడదని ఆయన సూచించారు. ఇతర వివరాలకు జలమండలి కస్టమేర్ కేర్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు.



## మాటలకే పరిమితమవుతున్న మంత్రి వివేక్

**బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్**

చెన్నూర్, జూన్ 30. (నమస్తే ఉదయం) : అడ్డగోలు హామీలతో గద్దెనెక్కిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కనీసం నియోజకవర్గంలో అక్రమ దందాలు సాగనివ్వమని చెప్పిన మాట నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్ అన్నారు. మైనింగ్, కార్మిక శాఖా మంత్రిగా భాద్యతలు చేపట్టిన నాడే అక్రమ ఇసుక, మట్టి దందాలు తావివ్వమని పేర్కొని నెల రోజులైనా కాకముందే చెప్పిన మాటలు మర్చిపోయాడని ఎద్దేవా చేశారు. సోమవారం రోజున కోటపల్లి మండలం ఎర్రాయిపేట గ్రామ సమీపంలో గల ఇసుక క్వారీలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎన్నికల వేళ నియోజకవర్గంలో ఓ కంపెనీ ఏర్పాటు చేసి 45వేల ఉద్యోగాలు ఇచ్చి నియోజకవర్గంలో నిరుద్యోగం అనే మాట లేకుండా చేస్తామని కల్లిబొల్లి కబుర్లు చెప్పి రెండేళు గడుస్తున్నా దాని ఊసు ఎత్తడమే మానేషి యువతను మోసం మంత్రి గడ్డం వివేక్ మోసం చేసారని, కనీసం ఇటీవలే పేర్కొన్నట్లుగా ఇసుక దందాను బంద్ చేసి నిజాయితీని నియోజకవర్గ ప్రజల ముందు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నిరూపించుకోవాల్సిన అవసరం ఉన్నదని రాజా రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంత్రి బాపు, మాజీ జెడ్పిటిసి మోద తిరుపతి నాయకులు సాంబ గౌడ్, అయిత సురేష్ రెడ్డి, విద్యాసాగర్, నాయని సతీష్, దోమకొండ అనిల్ అసంపల్లి సంపత్, తగరం అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమం కోసం
# ప్రభుత్వం పనిచేస్తుంది

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**20వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన**

వరంగల్ జూన్ 30,(నమస్తే ఉదయం బ్యూరో): ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం పరిధిలోని రాయపర్తి మండల కేంద్రంలో సుమారు 14.17 వేల కోట్ల రూపాయల నిధులతో 20వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాల %ఠ% పౌరసంబంధాల శాఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎంపీ కడియం కావ్య, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు.అనంతరం మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ తో కలిసి భారీ ర్యాలీగా సభ స్థలానికి చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాయపర్తి మండల కేంద్రంలో సుమారు 14.17కోట్ల రూపాయల నిధులతో 20వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషకరం అని అన్నారు. నిత్యం ప్రజల కోసం పరితపిస్తూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతుల అభివృద్ధి కోసం పని చేస్తూ ధాన్యం నిల్వకోసం గోదాంలను ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు లాభాలు

**ఎమ్మెల్యే జీఎంఆర్**

కొత్తకోట, జూన్ 30(నమస్తే ఉదయం)ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఈ ఏడాది ఆయిల్ ఫామ్ సాగు 10 వేల ఎకరాల లక్ష్యం పెట్టుకోవాలని ఉద్యాన శాఖ అధికారులను దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కోరారు. సోమవారం కొత్తకోట మండలంలోని వివర్స్ కాలనీ దగ్గర నాగరాల తిరుపతిరెడ్డి అనే రైతు పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ...తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు పొందే పంటగా ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభం చేకూరుస్తుందన్నారు.ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు రాయితీలపై డ్రిప్ సిస్టం బిందు పరికరాలు, డి ఏ పి ఎరువులు ప్రభుత్వం సరఫరా చేస్తుందని అన్నారు.ఆయిల్ ఫామ్ సాగు చేసే మన ఉమ్మడి జిల్లాల్లో కొత్తకోట మండలంలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు సాగు చేసి పండించిన గెలలను ఫ్యాక్టరీలోనే అమ్ముకొని అధిక లాభాలు పొందవచ్చు అని సాధారణ వరి. పత్తి మొక్క పంటలకు పెట్టే పెట్టుబడి కంటే తక్కువగా శ్రమ ప్రభుత్వం సబ్సిడీ ప్రోత్సాహం ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పి ప్రశాంత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, ఉద్యాన శాఖ ఏడి విజయభాస్కర్, వ్యవసాయ అధికారిని జాస్మిన్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రవీందర్ రెడ్డి, ఆయిల్ ఫామ్ సాగు రైతులు హరీష్ రెడ్డి, కావలి బుచ్చన్న, మాదన్న నాయుడు, మోహన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నేడు హిమాయత్ సాగర్‌లో
# విద్యుత్ సరఫరాల అంతరాయం


బండ్లగూడ, జూన్ 30(నమస్తే ఉదయం) హిమాయత్‌సాగర్ విద్యుత్ సెక్షన్లో కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు ,ఇతర నిర్వహణ పనుల నిర్మాణం కోసం మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని గంధం గూడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోమధ్యాహ్నం 1:30 గంటల నుండి. 17:30 గంటల వరకు కాళీ మందిర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సింధు లోయ, సంజయ్ గాంధీ నగర్, భవానీ కాలనీ, బైరాగిగూడ, శివ సాయి నగర్, సుబ్రహ్మణ్య కాలనీ, రంగా రెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీ, వాల్మీకోని, గంధంగూడ గృహాలు, వాంటేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో వనటేజ్ కాంప్లెక్స్, ప్రక్కనే ఉన్న విల్లాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయం కోసం సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.




## ప్రజల పక్షపాతి జర్నలిస్టు వెంకట్రాజ్

**బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్**

చెన్నూర్, జూన్ 30. (నమస్తే ఉదయం): ప్రశ్నించే గొంతుకగా నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో ప్రజాపక్షం విలేకరి వెంకట్రాజ్ పనితీరు భేష్ అని బీఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్ అన్నారు. ఇటీవలే జర్నలిస్టు వెంకట్రాజ్ వర్కింగ్ జర్నలిస్టు ఆఫ్ ఇండియా యూనియన్ సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం అయిన సందర్భంగా చెన్నూరు ప్రెస్ క్లబ్ లో వెంకట్రాజ్ ను కార్యకర్తలతో కలిసి రాజా రమేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అధికారపార్టీ నాయకుల బెదిరింపులకు సైతం తలొగ్గకుండా ప్రజా సమస్యలపై ధైర్యంగా కథనాలు రాస్తుండడం హర్షనీయమని, కష్టకాలంలో జర్నలిస్టు వెంకట్రాజ్ కు అండగా ఉంటామని రాజా రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎండీ నవాజోద్దీన్, నాయకులు రెవెల్లి మహేష్, సాంబా గౌడ్, నాయిని సతీష్, బోగే భారతి, ఎండీ నయాబ్, నెన్నెల భీమయ్య, జలీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీలను నెరవేర్చండి

**మాజీ కౌన్సిలర్, బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము భరత్ భూషణ్**

కొత్తకోట, జూన్ 30 (నమస్తే ఉదయం) అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వడ్లకు క్వింటాలుకు 500 రూ., బోనస్ అదనంగా ఇస్తామని చెప్పి గద్దెనెక్కింది. 18 నెలలు అవుతున్న హామీని నెరవేర్చలేదని. తక్షణమే వడ్లకు 500,రూపాయల బోనస్ ఇవ్వాలని బిజెపి మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకులు కొమ్ము భరత్ భూషణ్ డిమాండ్ చేశారు. సోమవారం కొత్తకోట మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... రైతు రుణమాఫీ రెండు లక్షల ఒకేసారి మాఫీ చేస్తానని భరోసా ఇచ్చి అధికారంలోకి వచ్చి రుణమాఫీ విషయం మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఈ రెండు హామీలను తక్షణమే అమలు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల నుంచి స్వీకరించిన సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**వరంగల్ నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**



వరంగల్ జూన్ 30 (నమస్తే ఉదయం బ్యూరో):ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించాలని వరంగల్ నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) సందర్భంగా బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ వరంగల్ నగర ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారం కోసం వివిధ శాఖల అధికారులకు కమిషనర్ అందజేశారు.

# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

**సీఐటీయూ ఆశ వర్కర్స్ యూనియన్**

**కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఆశ వర్కర్స్ మెడికల్ అధికారులకు సమ్మె నోటీసులు...**



కూకట్‌పల్లి, జూన్ 30 (నమస్తే ఉదయం) సమ్మె ను జయప్రదం చేద్దాం అని సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సబియా మాట్లాడుతు శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19(1)సి, ఆర్టికల్ 21, 24, 39(డి)కి విర్దుమైనవి. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది. కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది. సమ్మె హక్కుకు సైతం పరిమితులేర్పడతాయి. ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారు, కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది అని కార్మిక సంఘాలు భావించాయి. వీటితో పాటు ఆరోగ్య రంగాన్ని ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తున్నది. ఆశా వర్కర్లకు నేటికీ స్థిర కనీస వేతనం నిర్ణయం చేయకుండా కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తున్నది. 2025 జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మా సంఘం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కూడా పాల్గొనాలని నిర్ణయించాము. సమ్మె జయప్రదం చేద్దాం అని ఆశలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సబియా, నాజిమా, లలిత, పద్మ, రుక్మిణి, స్వర్ణ, అఫ్రీన్, స్వప్న, సరిత, ఉమారాణి, కళ్యాణి, రాణి, కళావతి, సోమలత తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు: 1. నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి. 2. 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి. ఆశా వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలి. 3. ఆశా వర్కర్లకు స్థిర కనీస వేతనం నెలకు రూ.26,000/- లుగా నిర్ణయించాలి. 4. 45వ మరియు 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం ఆశా వర్కర్లకు పెన్షన్ మరియు ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాలను కల్పించాలి. 5. ఆశా వర్కర్లను 3వ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. 6. ఆశా వర్కర్లను (యన్హెచ్ఎం)ని శాశ్వత ఆరోగ్య కార్యక్రమం (పథకం)గా నిర్ణయించాలి. 7. దేశవ్యాప్తంగా ఒకేవిధమైన పని పరిస్థితులు అమలులోకి తేవాలి. 8. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 20 రోజుల క్యాజువల్ సెలవులు మరియు వేతనంతో కూడిన మెడికల్ సెలవులను నిర్ణయించాలి. 9. రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ ప్రకటించే వరకు పదవీ విరమణ ఉండరాదు. 10. సీనియారిటీ ప్రాతిపదికన ఆశా వర్కర్లను (ఎయనియం) పోస్టుల్లో పదోన్నతి కల్పించాలి. 11. అన్ని పిహెచ్సిలు/యుపిహెచ్సీలు మరియు జిల్లా, రాష్ట్ర ఆసుపత్రులలో ఆశాలకు విశ్రాంతి గదులు ఏర్పాటు చెయ్యాలి. 12. విధుల నిర్వహణ కోసం ఆశా వర్కర్లకు స్కూటర్ ఇవ్వటంతో పాటు దానికయ్యే పెట్రోల్ ఖర్చులను చెల్లించాలి. 13. ఆన్లైన్ పని కోసం మంచి నాణ్యమైన ట్యాబ్లు, డేటా ప్యాక్, నెట్వర్క్ ఇవ్వటంతో పాటు సరైన శిక్షణను అందించాలి. 14. ఆరోగ్యం (ఆసుపత్రులతో సహా) అన్ని ప్రాథమిక సేవలను ప్రైవేటీకరించడానికి ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వరంగ సంస్థల (పిఎస్ఐలు) మరియు సేవలను ప్రైవేటీకరించరాదు. 15. రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి. 16. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించాలి.



ఎర్రబోడ సప్తగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో సమావేశమైన వివిధ పార్టీల నాయకులు, పౌర సంఘాల ప్రతినిధులు

## ఎర్రబోడలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్ నిర్మాణంకు ఏకగ్రీవ తీర్మాణం

బుద్వేల్, జూన్ 30(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ ఎర్రబోడ లో గతంలో దళితులకు కేటాయించిన స్థలంలో డాక్టర్ బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ పేరున ప్రజా భవన్ నిర్మించడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, పౌర సంఘాలు సోమవారం ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. అంబేద్కర్ భవన్ ను ఎస్సీ లతో పాటు అన్ని వర్గాలకు ఉపయోగకరంగా ఉండేలా నిర్మించాలన్నారు. ఎర్రబోడ శ్రీ సప్తగిరి వెంకటేశ్వర స్వామీ దేవాలయంలో శివాలయం పునర్నిర్మాణం కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త జి. మదుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా పౌర సంఘాలు, కుల సంఘాల నాయకులందరు సమావేశమై అంబేద్కర్ భవన్ ను నిర్మిస్తే తమకు ఎలాంటి ఇబ్బంది లేదంటు తీర్మాణం చేశారు. ఎర్రబోడ సర్వే నెంబర్ 7లో ఉన్న 33 గుంటల స్థలంలో విశాలంగా అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలన్ సుబాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వర్ రావు , ఎన్.మల్లారెడ్డి, ఎం.కొమురయ్య, కె. గోపాల్, వనం నర్సింహ్మా, ఎస్. రవీందర్, ఎస్. రాజ్ కుమార్ , ఎస్. విజయ్ కుమార్ , గుమ్మకొండ పెంటారెడ్డి మ్యాడం మదుసూదన్, పుస్తకాల అశోక్, బర్ల మల్లారెడ్డి, కె. బాల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



## యువత కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా వెన్నుముకల ఉంటుంది

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

కూకట్‌పల్లి, జూన్ 30 (నమస్తే ఉదయం) కాంగ్రెస్ పార్టీకి యూత్ ఎల్లప్పుడూ వెన్నెముకలా ఉంటుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో సోమవారం మూసాపేట్ లోని పార్టీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయవకాశాల్లో యూత్ కాంగ్రెస్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది అన్నారు. రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.



## పొగాకు బేళ్లును కొనుగోలు చేయాలి

**బీఆర్ఎస్ ఇంచార్జీ బాసు హనుమంతు నాయుడు ని కలిసిన పోగాక రైతులు**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 30(నమస్తే ఉదయం)పోగాకు రైతులు సాగు చేసిన పోగాకును వెంటనే కొనుగోలు చేయాలని పోగాకు కంపెనీల నిర్వాహకులను బీఆర్ఎస్ ఇంచార్జీ నాయకులు బాసు హన్మంతు నాయుడు కోరారు.సోమవారం గట్టు మండలం మిట్టదొడ్డి,తుమ్మలపల్లి,ముచ్చోనిపల్లి, చాగదోణ గ్రామాలకు చెందిన రైతులు తమ పొగాకు బేళ్లును కంపెనీ యాజమాన్యం కొనుగోలు చేయక వర్షాలకు మురిగిపోయే అవకాశం ఉందని కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని బాసు హనుమంతు నాయుడు ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన కంపెనీ యాజమాన్యంతో చరవాణి ద్వారా మాట్లాడి, పోగాకు బేళ్లను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అందుకు కంపెనీ వారు స్పందిస్తూ మొత్తం పొగాకు బేళ్లును వారంలోపు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.



## టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యేలు

వరంగల్ జూన్ 30 ( నమస్తే ఉదయం బ్యూరో):తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి నూతనంగా సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జిగానియమితులైన సందర్భంగాపాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సమావేశం లో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తుల సమస్యలు సత్వరమే అధికారులు పరిష్కరించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి**

వరంగల్ జూన్ 30 (నమస్తే ఉదయం బ్యూరో): ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆదేశించారు. సోమవారంవరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వరంగల్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల దరఖాస్తులను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి స్వీకరించారు. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికసంఖ్యలోదరఖాస్తుదారులు పాల్గొన్నారు.





## విద్యారణ్య ఇంటర్నేషనల్ పాఠశాల ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ విజయ యాత్ర" ర్యాలీ

బండ్లగూడ, జూన్ 30 (నమస్తే ఉదయం)విద్యారణ్య ఇంటర్నేషనల్ పాఠశాల ఆధ్వర్యంలోఆపరేషన్ సిందూర్ విజయ యాత్ర" ర్యాలీ నిర్వహించారు."ఆపరేషన్ సిందూర్ విజయ యాత్ర" ర్యాలీ %-% విద్యార్థుల దేశభక్తి ప్రదర్శనకు అద్భుత వేదిక" సోమవారం శ్రీ విద్యారణ్య ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించిన "ఆపరేషన్ సిందూర్ విజయ యాత్ర" ర్యాలీ విజయవంతంగా ముగిసింది. 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు దేశభక్తి, ఏకత్వం, సామాజిక బాధ్యతతో నిండిన ఉత్సాహంతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ ఇంటెలిజెన్స్ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఆయన ప్రసంగం విద్యార్థుల్లో దేశసేవ పట్ల గౌరవాన్ని, పౌరజ్ఞానాన్ని పెంపొందించింది. ర్యాలీ ప్రారంభం పాఠశాల ఆవరణలో జాతీయ గీతంతో ప్రారంభమై, సమీప కాలనీల్లో శాంతియుతంగా సాగింది. విద్యార్థులు ముద్రితపత్రములు (ప్లకార్డులు), నినాదాలతో ప్రజల్లో చైతన్యం కలిగించారు.పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్ భాస్కరభట్ల , కమిటీ సభ్యుడు వెంకటస్వామి , ఉపాధ్యాయ బృందం సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు జాతీయ సమైక్యత, సామాజిక సమగ్రత, పౌర బాధ్యతలపై చర్చలు జరిపారు.ఈ ర్యాలీ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ధైర్యం, సామాజిక చైతన్యం వంటి విలువలను పెంపొందించేందుకు దోహదపడింది. భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతున్న మా విద్యార్థులపై మాకు గర్వంగా ఉంది.మనమందరం కలసి మార్పుకు ప్రేరణనిచ్చేలా, మెరుగైన సమాజాన్ని నిర్మిద్దామ న్నారు.

# వసతి గృహ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 30(నమస్తే ఉదయం) జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహ కార్మికులకు విడుదలైన మూడు నెలల వేతనాలు వెంటనే వారి ఖాతాలలో జమ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వివి నరసింహ డిమాండ్ చేసారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా వేతనాల విడుదలకు కలెక్టర్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పనిచేస్తున్న కార్మికులకు గత ఎనిమిది నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. మూడు నెలలకు సంబంధించిన వేతనాలు జిల్లా సంక్షేమ కార్యాలయానికి వచ్చినప్పటికీ ఇంకా కార్మికుల ఖాతాలో జమ చేయలేదని అన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖకు ఏ అధికారి పూర్తి బాధ్యతలు తీసుకోకపోవడంతో వేతనాలు పెండింగ్లో ఉన్నాయని అధికారులు చెబుతున్నారని అన్నారు.అందువల్ల కార్మికుల వేతనాలకు సంబంధించిన ఫైల్ ను పెండింగ్లో పెట్టారని అన్నారు. కార్మికులు గత ఎనిమిది నెలలుగా వేతనాలు రాక ఇంటి అద్దెలు చెల్లించలేక, కుటుంబ పోషణ బరువై తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఎస్సీ సంక్షేమ శాఖకు పూర్తిస్థాయిలో అధికారులను నియమించి కార్మికులకు సంబంధించిన వేతనాలు వారి ఖాతాలలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఎస్సీ బీసీ సంక్షేమ వసతి గృహాలలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేసి కార్మికులపై అదనపు పని భారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా కళాశాల వసతి గృహాలలో డేలివైస్ క్యాటరింగ్ పద్ధతుల్లో కార్మికులు అతి తక్కువ వేతనాలకు పని చేస్తున్నారని తెలిపారు.జిల్లా సంక్షేమ శాఖ ఖాళీ పోస్టులను భర్తీ చేసే నియామక ప్రక్రియలో కళాశాల వసతి గృహ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న 5 నెలల వేతనాలను చెల్లించి కార్మికుల ఖాతాలలో పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా జమ చేసే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ వసతి గృహ కార్మికుల సంఘం జిల్లా



కార్యదర్శి ఆనంద రాజు జిల్లా ఉపాధ్యక్షులు శశికళ కమిటీ సభ్యులు హైమావతి రామేశ్వరమ్మ అనిల్ తదితరులు పాల్గొన్నారు.ఎస్సీ సంక్షేమ శాఖకు పూర్తిస్థాయిలో అధికారిని నియమించి మూడు నెలల వేతనాలు కార్మికుల ఖాతాలో జమ చేయాలి.వచ్చే నోటిఫికేషన్ లో కళాశాల వసతి గృహ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.బీసీ సంక్షేమ శాఖ వసతి గృహ కార్మికులకు పెండింగ్ లో ఉన్న 8 నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులు
# క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి

**జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 30(నమస్తే ఉదయం)ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి ఫిర్యాదుల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేల పోలీస్ శాఖ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాదితుల నుండి జిల్లా ఎస్పీ గారు 18 ఫిర్యాదులను గద్వాల్ ,ఆలంపూర్,మరియు శాంతి నగర్ సీఐ ల సమక్షంలో స్వీకరించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుల పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో సీఐ లను అడిగి వాటిని పరిష్కరించేందుకు తగు సూచనలు చేసి వాటి నీ చట్టా ప్రకారం పరిష్కరించాలని సంబంధిత ఎస్సై లకు ఫోన్ చేసి ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ...ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేల పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని, శాంతి భద్రతలు పరిరక్షిస్తూనే ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ కమ్యూనిటీ, ఇతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు మరింత దగ్గరయ్యేల కృషి చెయ్యడం జరుగుతుందని అన్నారు. ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా నేరుగా పిర్యాదులు స్వీకరించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. భూ వివాదాలకు సంబంధించి -14పిర్యాదులు, వేధింపులకు సంబందించి - 02 పిర్యాదులు, ఇతర అంశాలకు సంబంధించి -02పిర్యాదులు అందాయి.

## మన దేశ అంతర్గత వ్యవహారాల్లో ట్రంప్ జోక్యం చేసుకుంటే
# మోడీ ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదు

**సిబిఐ విచారణ పేరుతో కేసీఆర్ కుటుంబాన్ని సేవ్ చేయాలని కిషన్ రెడ్డి చూస్తుండు: టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం**




కూకట్‌పల్లి, జూన్ 30 (నమస్తే ఉదయం) మన దేశ అంతర్గత వ్యవహారాల్లో ట్రంప్ జోక్యం చేసుకుంటే తమ దేశం గురించి నీకేందుకు..? నీకేంసంబంధం .. అని అడగలేదు మోడీ ఇప్పటివరకు ఎందుకు అడగలేదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. సోమవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేంద్ర హొమ్ మంత్రి అమిత్ షా తెలంగాణాలో పర్యటించి అనేకమైన దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారు. ఢిల్లీ కాంగ్రెస్ కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏటీఎం లాగ మారిందని హొమ్ మంత్రి అమిత్ షా అంటుండు, కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఎటిఎం లాగ మారిందని అమిత్ షా అన్నడు, నేను సూటిగా ప్రశినిస్తున్నాను రేవంత్ రెడ్డి ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా, పీసీసీ అధ్యక్షునిగా అనేక పర్యాయాలు ఇదే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని ఈ రాష్టంలో అవినీతి పాలనా జరుగుతుందని, రాష్టాన్ని దోచుకుంటున్నారు. కెసిఆర్ కుటుంబం వీరి మీద సిబిఐ ఎంక్వయిరీ వేయ్యండి నేను ఆధారాలు ఇస్తానని ఈ నాటి ముఖ్య మంత్రి, ఆనాటి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అనేక పర్యాయాలు కిషన్ రెడ్డి కి చెబితే సిబిఐ ఎంక్వయిరీ కాదు కనీసం కేసు కూడా పెట్టలేదు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కు క్యాబినెట్ అప్రూవల్ ఉంది అని సిగ్గు లేకుండా ఈటెల రాజేందర్ అంటుండు. రేవంత్ రెడ్డి 18నెలల పాలనపై సిబిఐ విచారణ చేయాలని కేటిఆర్ అంటుండు. మరి పది ఏండ్లలో తెలంగాణ ను దోచుకుంది మీరు కాదా కేటిఆర్, ఫోన్ ట్యాపింగ్ కాదు సార్%ఔ%ఇది గులాబీ దొంగల గూడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, డెవలపర్లు ఎవ్వరినీ వదల్లేదు ఈ గులాబీ ముఠా ట్యాపింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేసి కోట్లు వసూలు చేసిన డీల్ మాఫియా, ఫోన్ ట్యాపింగ్ చేసి వేల కుటుంబాల ఉసురు పోసుకున్న వ్యక్తులు కల్వకుటుంబం. కేంద్ర మంత్రి కిషన్ కిషన్ రెడ్డి, కేటిఆర్ మాట వింటాడు ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐ కి ఇవ్వాలని కిషన్ రెడ్డి అంటుండు. మరీ కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి పై సిబిఐ విచారణ జరపాలని పీసీసి అధ్యక్షుడు గా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి అడిగితే కిషన్ రెడ్డి ఎందుకు స్పందించలేదు అని ప్రశ్నించారు. సిబిఐ విచారణ పేరుతో కేసీఆర్ కుటుంబాన్నిసేవ్ చేయాలని కిషన్ రెడ్డి చూస్తుండు. తెలంగాణ లో రాబోయేది మా ప్రభుత్వం అంటుండు అమిత్ షా ఏవిధంగా మీ ప్రభుత్వం వస్తుందో అమిత్ షా చెప్పాలి అని అన్నారు. మన్ కి బాత్ పేరుతో మీరు మాట్లాడుతారు కానీ ప్రజల బాధలు వినరు. 13 ఏండ్లలో దేశంలో బీజేపీ పాలన అప్రకటిత ఎమర్జెన్సీ ని తలపిస్తుంది అన్నారు. దేశంలో ప్రభుత్వ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నాడని ఆరోపించారు. నేడు బీజేపీ అనుసరిస్తున్న విధానాలతో సమాజంలో అసమానతలు పెరిగి పేదలు మరింత పేదలుగాను కార్పొరేట్ శక్తులకు కోట్లాది రూపాయల్ని బ్లాక్ మనీ వెనకేసుకుంటున్నారు అని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్ముతున్నారు, రాష్ట్రపతి ని రాజకీయాలకు వాడుకుంటున్నారు అని అన్నారు. ఏవిధంగా వికసిత భారత్ అవుతుంది. కార్పోరేట్ సంస్థల్ని అమ్ముకోవడం వికసిత్ భారత్ అవుతుందా? రాజ్యాంగాన్ని చిన్నా భిన్నం చేయడం వికసిత్ భారత్ అవుతుందా? రాహుల్ గాంధీ మీ గుండెల్లో నిద్రబోతడు, రాబోయే రోజుల్లో మీకు గుణపాఠం తప్పదని రాహుల్ గాంధీ 140 కోట్ల ప్రజలకి ప్రతినిధిగా లోక్ సభలో ప్రతి పక్ష నేతగా దేశం పట్ల తపన.. ప్రజల పట్ల ప్రేమ..యువతకు స్ఫూర్తిగా, సత్యం పట్ల నిబద్ధత.. విలువల పట్ల విధేయత.. ప్రజాస్వామ్యం అంటే ఎనలేని నమ్మకం.. సామాన్యుల ఆకాంక్షలకు గొంతుకగా రాజ్యాంగ విలువలకు రక్షణగా..భవిష్యత్తు భారతానికి నాయకుడిగా.. ముందుకు సాగుతున్నారు అని అన్నారు.




## ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి**

**ఎన్ ఎస్ యు ఐ నాయకులు డిమాండ్**

కూకట్‌పల్లి, జూన్ 30 (నమస్తే ఉదయం) ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి పిలుపుమేరకు రాజ్యాంగం నుండి సామ్యవాదం, సెక్యులరిజం పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబాలే చేసిన అసంవిధానిక వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గణేష్ నగర్ నుండి ఐడిపిల్ చౌరస్తా వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో జాతీయ ఎన్ ఎస్ యు ఐ సమన్వయకర్త మన్నె జీవన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ధన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు మన్నె జీవన్, గొల్ల జాన్, కుందన్ యాదవ్ వర్ధన్, మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై, రాజ్యాంగంలో ఉన్న సెక్యూరిజం సోషలిజం తీసివేయాలని అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి ఆర్ఎస్ఎస్ మోహన్ భగవత్, దత్తాత్రేయ దిష్టిబొమ్మ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఒక్క వైపు దేశ ప్రజలు అంత ఐక్యత తో ముందు సాగుతుంటే ఆర్ఎస్ఎస్ దేశ ప్రజలలో విషం నింపే ప్రయత్నం చేస్తుంది. ఈ ఒక్క కుట్రను దేశ ప్రజలు అంత తిప్పి కొడుతారు అని విద్యార్థి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు రిత్విక్, ప్రవీణ్, సాద్విక్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తృతం చేయాలి: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 30(నమస్తే ఉదయం)జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ పేర్కొన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వ సభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ముందుగా సర్ జీన్ హెన్రీ డ్యూ నాంట్ జయంతి చిత్ర పటానికి పూల మాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ 2022 నుండి 2025 వరకు చేసిన సేవా కార్యక్రమాలు అత్యంత అభినందనీయమైనవని పేర్కొన్నారు.సేవల కోసం స్వచ్ఛందంగా పనిచేసిన సభ్యులకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపి, మెమెంటోలు అందజేశారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ,జిల్లా పరిపాలన తరఫున అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని పేర్కొన్నారు.సొసైటీ యొక్క ప్రస్తుత కాలపరిమితి పూర్తయిన నేపథ్యంలో,రాబోయే సాధారణ సభ్యుల సమావేశం కోసం ఎన్నికల ప్రక్రియ చేపట్టాలని,అందుకోసం ప్రత్యేక ఎన్నికల అధికారిని నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి విడుదల చేసిన షెడ్యూలు ప్రకారం,జూలై 1 మరియు 2 తేదీలలో ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు స్వీకరించబడతాయని,అనంతరం జూలై 3న ఎన్నికల నోటిఫికేషన్ అధికారికంగా విడుదల చేయబడుతుందని తెలిపారు. జూలై 10న నామినేషన్ల స్వీకరణ, జూలై 11న నామినేషన్ల పరిశీలన జరగనున్నదని,జూలై 12న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు.అనంతరం పోటీలో ఉన్న తుది అభ్యర్థుల జాబితా ప్రకటించబడుతుందని తెలిపారు.జూలై 18న ఓటింగ్ (పోలింగ్) నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ ఎన్నికల ప్రక్రియ మొత్తం గద్వాల పట్టణంలోని రైల్వే గేట్ పక్కన ఉన్న జిల్లా మహిళా సమాఖ్య భవనంలో నిర్వహించబడనుందని అన్నారు. ఎన్నికలు సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పరిపాలన పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జి రమేష్, రాష్ట్ర ఈ.సి మెంబెర్ డా. మోహన్ రావు, వైస్ చైర్మన్ తాహిర్,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






జానారెడ్డిని కలిసిన రెడ్డి సంఘం ప్రతినిధులు

## రెడ్డి కార్పొరేషన్‌కు
# 2 వేల కోట్లు కేటాయించాలి

హైదరాబాద్, జూన్ 30 (నమస్తే ఉదయం) రెడ్డి కార్పొరేషన్ కు 2వేల కోట్ల నిధులు కేటాయించాలని సంఘం ప్రతినిధులు మాజీ మంత్రి, సీనియర్ నాయకులు కే జానారెడ్డిని కలిసి కోరారు. రెడ్డి కార్పొరేషన్ కై ఇచ్చిన హామీ ప్రకారం విధి విధానాలు అమలు చేస్తు, 2000 కోట్లు కేటాయించాలని , హైదరాబాద్ లో రెడ్డి భవనం నిర్మించాలని ప్రభుత్వ సలహాదారు కుందూరు జాన రెడ్డిని రాష్ట్ర రెడ్డి జేఏసీ నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు.జాన రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ముఖ్య మంత్రి దృష్టి కి తీసుకెళ్ళి తనవంతు గా కృషి చేస్తా నని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట %జీూాజ% చైర్మన్ అప్పమ్మగారి రామ్ రెడ్డి,కో చైర్మన్ పైళ్ల హరినాథ్ రెడ్డి రాష్ట్ర కోశాధికారి చిటుకు ల నర్సిహ్మా రెడ్డి ,కార్యవర్గ సభ్యులు నారెడ్డి రవీందర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి ,సలహాదారు అనిరుద్ర రెడ్డి ,మహిళ అధ్యక్షురాలు డి కె వసంత రెడ్డి ,కార్యదర్శి పుష్పలత రెడ్డి ,మేడ్చల్ అధ్యక్షుడు కొత్త గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733